క్లుప్తంగా

ఆర్టీసీ ప్రయాణికులకు లక్కీ డ్రా



సిరికొండ: దసరా పండుగను పురస్కరించు కొని ఆర్టీసీ ప్రయాణికుల కోసం ఆర్టీసీ ఆధ్వ ర్యంలో లక్కీ డ్రా ఏర్పాటు చేసిందని సిరికొండ ఆర్టీసీ కంట్రోలర్ గాండ్ల గంగాధర్ తెలిపారు. ఈ నెల 30 వరకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిం చే ప్రయాణికులు టికెట్ వెనకల తమ పేరు, సెల్ నంబర్‌ను రాసి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన లక్కీ డీప్ బాక్సులలో వేయాలని సూచించారు. డ్రా విజేతలకు రూ.9900 నగ దును బహుమతిగా అందజేస్తారని తెలిపారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



ఇందల్వాయి: రానున్న ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని డీసీ ఎంఎస్ చైర్మన్ సంబరి మోహన్ అన్నారు. మం డలంలోని నల్లవెల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతీ వంద మంది ఓటర్లకు ఒక బీఆ ర్ఎస్ కార్యకర్తని ఇన్‌చార్జిగా నియమించి ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి పనులను వివరించే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా నల్లవెల్లి గ్రామంలో 30మంది ఇన్‌చార్జిలను నియమించినట్లు ఆయ న తెలిపారు. వైస్ ఎంపీపీ అంజయ్య, బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'గడపగడపకు బీఎస్పీ' ప్రచారం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని చంద్ర శేఖర్‌కాలనీ, ఎన్జీవోఎస్ కాలనీలో బీఎస్పీ నాయకులు బుధవారం 'గడపగడపకు బీ ఎస్పీ' ప్రచారం నిర్వహించారు. ఈసందర్భం గా పార్టీ నేతలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. నాయకులు నీరడి లక్ష్మణ్, జఫర్, శామ్, మల్లేష్, శేఖర్, అరుణ్, కపిల్ ఉన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలో బుధవారం 'మాదిగల యుద్ధభేరి' కార్యక్రమ కరపత్రా లను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుం డారం మోహన్ మాదిగ మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయమైన వాటా కోసం ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ అధ్య క్షుడు మేడి పాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వంగప ల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నవంబర్ 5న హైద రాబాదులో 'మాదిగల యుద్ధభేరి' నిర్వహించ నున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రజలు తరలిరావాలని కోరారు. నాయకురాలు చిలు ముల పోసాని, మోతే భూమన్న, సాయిలు, సంజీవ్, బాబన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న రూరల్ ఎమ్మెల్యే



డిచ్‌పల్లి: తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామి వారిని బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దర్శించుకు న్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బీ-ఫామ్ అందుకున్న సందర్భంగా సతీమణి వినోదతో కలిసి స్వామివారిని దర్శించుకున్నట్లు బాజిరెడ్డి తెలిపారు. నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, నాయకులు అరవింద్, వినయ్ ఉన్నారు.

22న జిల్లాకు మందకృష్ణ మాదిగ రాక

నిజామాబాద్‌అర్బన్: ఈనెల 22న జిల్లాకు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ ఒక ప్రకటనలో తెలి పారు. పూలాంగ్‌లోని మాదిగ బస్తీలో నిర్వ హించనున్న సమావేశంలో ఆయన పాల్గొనను న్నట్లు తెలిపారు.

బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో..



డిచ్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు



నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మలతో అధ్యాపకులు, విద్యార్థినులు



బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు



నగరంలోని స్నేహ సొసైటీలో..

నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్ సిటీ/సుభా ష్‌నగర్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవ ర్గాల్లో బతుకమ్మ పండుగ సంబురాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నగరంలోని కేర్ డిగ్రీ కళాశా లలో బుధవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో విద్యావేత్త నరాల స్వప్న సుధాకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె విద్యార్థినులు, అధ్యాపకు లతో కలిసి బతుకమ్మను పేర్చి, కళాశాల ఆవర ణలో ఏర్పాటు చేశారు. అనంతరం వారు నృత్యాలు చేస్తూ, బతుకమ్మ ఆడారు. అలాగే నగరంలోని మారుతినగర్‌లోగల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీక న్‌స్ట్రక్షన్‌లోని దివ్యాంగుల పాఠశాలలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. నిర్వాహకులు రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి ప్రత్యేక పూజలు చేశారు. బతుకమ్మ ఆడిపాడారు. నగరశి వారులోని శ్రీరామగార్డెన్‌లో మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల శ్రీలక్ష్మీ దుర్గా మాత ప్రతిమతో ఏర్పాటు చేసిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నగరంలోని భట్రాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మేయర్ నీతూకిరణ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. సం ఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పట్టణ అధ్య క్షుడు మాణిక్‌రాజ్, మహిళా అధ్యక్షురాలు మాధవి, ప్రధాన కార్యదర్శి పద్మావతి, ప్రతినిధులు వన మాల, రత్నమాల, నాగరత్నం, రాణి, సుస్మిత, స్వరూప, సవిత, సంఘం సభ్యులు పాల్గొన్నారు.







నగరంలోని భట్రాజ్ సంఘంలో బతుకమ్మ ఆడుతున్న మేయర్ నీతూకిరణ్.. డిచ్‌పల్లిలో .. శ్రీరామ గార్డెన్స్‌లో దుర్గామాత ప్రతిమ బతుకమ్మతో మహిళలు

సామాజిక తనిఖీకి సిద్ధంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న చందర్ నాయక్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలో సామాజిక తనిఖీ జరుగుతున్న తరుణంలో టీఏలు, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు రికార్డులు సక్ర మంగా చేసుకుని సిద్ధంగా ఉండాలని డీఆర్‌డీవో చందర్ నాయక్ సూచించారు. మోపాల్‌లోని మం డలపరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఆయన ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్య దర్శులు, టీఏలు, ఎఫ్ఏలతో సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా చందర్ నాయక్ మాట్లాడు తూ.. పంచాయతీ కార్యదర్శులు జాబ్‌కార్డు అప్‌డే షన్ ఎప్పటికప్పుడు చేసుకోవాలని తెలిపారు. సోషల్ ఆడిట్ బృందాలకు సహకరించాలని సూచించారు. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం పని దినాలు చాలా తక్కువగా నమోదయ్యాయని, పని దినాల సంఖ్య పెంచాలని ఆదేశించారు. అంత కుముందు బాడ్సి గ్రామపంచాయతీ శివారులోని అటవీ భూమిలో ఏర్పాటు చేసిన సంపద వనాలను ఆయన సందర్శించారు. ఎప్పటికప్పుడు మొక్క లకు నీరు పట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఎంపీ డీవో లింగం నాయక్, ఎంపీవో మహ్మద్ ఇక్బాల్ అహ్మద్, ఏపీవో సునీత, ఈసీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెం దిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం పెద్దసంఖ్యలో బీజేపీలో చేరారు. వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రూరల్ ఇన్‌చార్జి కులాచారి దినేష్‌కుమార్ కాషాయ కండువా వేసి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు తెలిపారు. నాయకులు వెంకటరమణ, పద్మారెడ్డి, సతీష్‌రెడ్డి, ఎంపీటీసీ ఎంబడి సంతోషం, ఉప సర్పంచ్ గం గారాం, దేవపల్లి క్యాంప్ సర్పంచ్ ఆనందమ్మ తది తరులు పాల్గొన్నారు.

కరెంట్ బిల్లులు ఆన్‌లైన్‌లో చెల్లించండి





డిచ్‌పల్లిలో అవగాహన కల్పిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు.. నగరంలో..

డిచ్‌పల్లి/నిజామాబాద్‌నాగారం: విద్యుత్ బిల్లులను వినియోగదారులు ఆన్‌లైన్‌లో చెల్లించాలని విద్యుత్ శాఖ సిబ్బంది సూచించారు. ఈమేరకు బుధవారం డిచ్‌పల్లి, నిజామాబాద్ నగరంలో విద్యుత్‌శాఖ సి బ్బంది వినియోగదారులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ట్రాన్స్ కో సిబ్బం ది మాట్లాడుతూ.. ఎప్పుడైనా, ఎక్కడైనా వెబ్‌సైట్, మొబైల్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చని సూచించా రు. బిల్లులను డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు, ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం వంటి యాప్‌లలో ఆన్‌లైన్ ద్వారా చెల్లించే విధానం గూర్చి వివరించారు. డి చ్‌పల్లి ఏడీఈ గుండం శ్రీనివాస్, సాయిలు, జేఈవో సురేష్, టౌన్ -2 ఏడీఈ తోట రాజశేఖర్, మన్మో హన్, గంగారాం, శ్రీవిద్యా తదితరులు ఉన్నారు.

సాదాసీదాగా ఆర్మూర్ మండల సమావేశం



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ పస్క నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల స ర్వ సభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించా రు. ఈసందర్భంగా సమావేశంలో మండలంలో జరుగు తున్న అభివృద్ధి పనులపై చర్చించా రు. అలాగే వివిధ శాఖల పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నియామకం

నిజామాబాద్‌నాగారం: జిల్లా బీసీ సంక్షేమ సంఘం పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (పీఆర్‌వో)గా అమంద్ ప్రవీణ్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం సోషల్ మీడియా ఇన్‌చార్జిగా చైతన్య చంద్ర నియమి తులయ్యారు. నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృ హంలో బుధవారం వీరికి జిల్లా బీసీ సంక్షేమ సం ఘం అధ్యక్షుడు కెంపు నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్, సుజిత్ సింగ్ ఠాకూర్ నియామక పత్రాలను అందజేశారు.

సీపీఎం పార్టీకి గోవర్ధన్ రాజీనామా

ఖలీల్‌వాడి: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఎం) (మార్క్సిస్టు) ప్రాథమిక సభ్యత్వానికి తన వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు మల్యాల గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్ కార్యా చరణను త్వరలోనే వెల్లడిస్తానన్నారు. .

ఎన్నికల బరిలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా?

ఖలీల్‌వాడి: జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాలలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా(రాయల వర్గం) పోటీలో నిలుస్తుందనే ప్రచారం కొనసాగుతుంది. బాల్కొండ నియోజకవర్గం నుంచి సారసురేష్ లేదా సత్తెక్క, ఆర్మూర్ నుంచి దేవన్న, నిజామాబాద్ అర్బన్ నుంచి వనమాల కృష్ణ, నిజామాబాద్ రూరల్ నుంచి రామకృష్ణ బరిలో ఉంటారని తెలు స్తోంది.

ఇన్‌చార్జి ఏపీపీగా వసంత్

ఖలీల్‌వాడి: నిజామాబాద్ 4వ అదనపు జిల్లా సెష న్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బంటు వసంత్ నియమితులయ్యారు. నిజామాబాద్ షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలపై అత్యాచా రాల నిరోధక విచారణ న్యాయస్థానం ఇన్‌చార్జి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తు రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి ఉత్తర్వులు జారీచేశారు.

విద్యారంగానికి బీఆర్ఎస్ చేసింది శూన్యం



నిజామాబాద్‌అర్బన్: విద్యారంగానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి అన్నారు. నగరంలో బుధవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ప్రవళి కపై మంత్రి కేటీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. నాయకులు విఘ్నేష్, అనిల్, మహేష్, నాగరాజు, విశాల్, దీపిక పాల్గొన్నారు.

స్పీకర్‌కు మద్దతుగా తీర్మానం

వర్ని: రాబోయే ఎన్నికల్లో బాన్సువాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ బుధవారం చందూరులోని నాయీ బ్రాహ్మణ, కమ్మ సంఘం నాయకులు ఏక గ్రీవ తీర్మానం చేశారు. ఈమేరకు తీర్మానప్రతిని వారు స్పీకర్‌కు అందజేశారు. సర్పంచ్ సాయిరెడ్డి, అశోక్, రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



నందిపేట్(ఆర్మూర్): రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెం టనే ఏర్పాటు చేయాల ని జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు గోర్త రాజేందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కొనుగోలు కేం ద్రాలను ఇప్పటివరకు ఏర్పాటు చే యకపోవడంతో కోతలు కోసిన రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారని, ప్రభుత్వం స్పందించి వెంటనే కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేయా లని డిమాండ్ చేశారు. నాయకులు గంగా ధర్, ప్రవీణ్, ప్రశాంత్, శ్రీనివాస్, ఫరీద్, నిఖిల్, నవనీత్, మహేష్, పవన్ తది తరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి



మాట్లాడుతున్న ఆర్డీవో రాజేంద్రకుమార్

ధర్పల్లి: ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్ అధికారులకు సూచించారు. మండల కేం ద్రంలోని రైతు వేదికలో బుధవారం ధర్పల్లి, సిరి కొండ, ఇందల్వాయి మండలాల బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్ని కల సమయంలో సిబ్బంది అనుసరించాల్సిన విధి విధానాలపై ఆర్డీవో అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న రాజకీయ పార్టీల జెండాలను, ఫ్లెక్సీలను తొలగించాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఓటరు వివరాలు బీఎల్‌వోల దగ్గర కచ్చితంగా ఉం డాలని సూచించారు. అధికారులు మాలతి, రవీం దర్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు ఘనమైన పూజలు





తాళ్లరామడుగులో హోమం నిర్వహిస్తున్న భక్తులు.. ఇంద్రాపూర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సిరికొండ/నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ అర్బ న్, రూరల్ నియోజకవర్గాల్లో దేవీ శరన్నవరాత్రి ఉ త్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవా ల్లో భాగంగా నాల్గవ రోజు బుధవారం అమ్మవారు జగన్మాథ మహాలక్ష్మీ దేవి(కూష్మాండ) రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. నగరంలోని కిసాన్‌గంజ్ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా దూదితో అలంకరించారు. అలాగే లలి తాదేవి ఆశ్రమంలో దేవిని గాజులతో అలంకరిం చారు. సిరికొండ మండలంలోని తాళ్లరామడుగులో గల దుర్గామాత మండపం వద్ద భక్తులు హోమం చేశారు. మండల కేంద్రంలో డీసెంట్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నసత్రం నిర్వహించారు.



లలితాదేవి ఆశ్రమంలో అమ్మవారు



వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో..

సర్వమతాలకు ప్రాధాన్యం



నిజామాబాద్ నాగారం : కేసీఆర్ పాలనలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నారని, క్రిస్టియన్ మైనార్టీలకు సైతం రూ. లక్ష ఆర్థిక సాయం అంద జేస్తున్నామని, స్వశక్తి సంఘాలకు మహిళ భవ నాలు, 4 కోట్లతో సీఎస్ఐ చర్చి నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. నగరంలోని శ్రీరామ గార్డెన్స్‌లో క్రిస్టియన్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బిగాల హాజరై మాట్లాడారు. 60ఏళ్లుగా వెనకబడిన నగ రాన్ని 9 ఏళ్లలో అభివృద్ధి చేశామన్నారు. సకల సదు పాయాలతో వైకుంఠదామాల నిర్మాణం, అంతర్గత రహదారులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర అభి వృద్ధి పనులు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలి పిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ దండు నీతూ కిరణ్, ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ గారు, పాస్టర్ జాన్సన్, పాస్టర్ జోసెఫ్ ,పాస్టర్ జాన్, పాస్టర్ సం సాన్, పాస్టర్ జకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణులు ప్రణాళికాబద్ధంగా పని చేయాలి



కోటగిరి(రుద్రూర్): బీఆర్ఎస్ శ్రేణులు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా పని చేయాలని బాన్సు వాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి సూచించారు. కోటగిలో బుధవారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో ఆయన మా ట్లాడారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పను లు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి విజ యానికి కృషి చేయాలని వివరిం చారు. నాయకులు శంకర్ పటేల్, శ్రీనివాస్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,800	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	56,610	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)


చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	17	30
బిర్నిసుకాయ	60	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	80	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 భగవంత్ కేసరి(తెలుగు)-10.25,1.20, 4.15,7.20,10.30
స్క్రీన్-3 లియో(తెలుగు)-10.15,1.20,4.25 7.30,10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 లియో(తెలుగు)-9.10,12.35,4.00, 7.25,10.50
స్క్రీన్-2 భగవంత్ కేసరి(తెలుగు) -9.00,12.25,3.50,7.15,10.40
స్క్రీన్-3 లియో(తెలుగు)-11.30,2.55, 6.20,9.45
స్క్రీన్-4 భగవంత్ కేసరి(తెలుగు) -11.15,2.40, 6.05,9.30

దేవి మ్యాడ్(తెలుగు)-11.15,2.15 రూల్స్ రంజన్(తెలుగు)-6.00,9.15
నటరాజ్ భగవంత్ కేసరి(తెలుగు)
లలితామహల్ భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్ లియో(తెలుగు)